# Star Health Conducts Mega Health Camps Across Telangana and AP

## హెల్త్‌కేర్‌పై ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో స్టార్ హెల్త్ మెగా హెల్త్ క్యాంప్‌లు

**విశాలాంధ్ర/హైదరాబాద్:** భారతదేశపు అగ్రగామి స్టాండ్-అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన 'స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్', ప్రస్తుతం నిర్వహిస్తున్న తమ మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రివెంటివ్ హెల్త్‌కేర్‌పై (ముందస్తు ఆరోగ్య రక్షణ) అవగాహనను పెంపొందిస్తోంది. వినియోగదారులకు సేవలు అందించడంలో కంపెనీ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రజలలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, సకాలంలో వైద్య సలహాలు తీసుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్టార్ హెల్త్ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో చేపట్టిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ద్వారా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మంలలో దాదాపు 5,000 మందికి పైగా ప్రజలు లబ్ధి పొందారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతోంది. ఈ హెల్త్ క్యాంప్‌లను స్టార్ హెల్త్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర బహిరంగ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లలో బీఎంఐ తనిఖీ, డయాబెటిస్ పరీక్ష, హైపర్‌టెన్షన్ పరీక్ష, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, కంటి పరీక్షలు మరియు దంత వైద్య పరీక్షలు వంటి అనేక రకాల సేవలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మెడికవర్, మ్యాక్స్ విజన్, క్లోవ్ డెంటల్, యశోద, శ్రీకర, కిమ్స్ (కిమ్స్), అర్చన హాస్పిటల్స్ & ఆనంద ఇన్‌స్టిట్యూట్ మరియు మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రముఖ వైద్య సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీ మాట్లాడుతూ, స్టార్ హెల్త్ 20 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకున్న తరుణంలో, సమాజంలో వ్యాధుల నివారణ, ముందస్తు జాగ్రత్తలపై అవగాహనను పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.